శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## అడిసినల్ ఎస్పీ చౌడేశ్వరికి పదోన్నతి




**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:** పదోన్నతి పొంది గుంతకల్లు రైల్వే ఎస్పీగా వెళుతున్న అడిషనల్ ఎస్పీ (క్రైమ్) కె.చౌడేశ్వరి నేరాల ఛేదన, ప్రాపర్టీ రికవరీ, బందోబస్తు విధులు చాలా బాగా చేశారని జిల్లా ఎస్పీ విజయరావు అభినందించి పూలమాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు. అన్ని విషయాలలో దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీకి అడిషనల్ ఎస్పీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## వాణిజ్య ప్రకటనలపై పన్నుల వసూళ్లు పెంచండి





**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:** నగరవ్యాప్తంగా ఉన్న ప్రకటన హోర్డింగ్స్‌లపై ప్రత్యేక దృష్టి సారించి యాడ్ ఏజెన్సీల నుంచి నిర్దేశించిన పన్నులను వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ముందుగా డయల్ యువర్ కమిషనర్ ద్వారా 17 ఫిర్యాదులను అందుకున్నారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు సంబంధిత విభాగాలకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లో వాణిజ్య ప్రకటనలను గుర్తించి రెవెన్యూ వసూళ్లను పెంచాలని సూచించారు. ప్రతి ఒక్క నోడల్ అధికారి సంబంధిత సచివాలయాలను సందర్శించి పనితీరును పరిశీలించాలన్నారు. సచివాలయ కార్యదర్శుల విధి నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు తీరును నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. నిర్దేశించిన గడవు దాటినప్పటికీ నగరపాలక సంస్థలో కొన్ని విభాగాల్లో స్పందన ఫిర్యాదులు ఇంకా పెండింగులో ఉన్నాయని, సూచించిన గడవు లోపు పరిష్కరించాలని కమిషనర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందనలో అన్ని విభాగాల అధికారులు ఒకే వేదికలో అందుబాటులో ఉంటారు కావున సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. స్పందన వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్ఈ సంపత్‌కుమార్, నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్ హత్యతోనే మొదలు అన్న మాటపై చర్యలు లేవు
### పోలీసు వైసీపీ తొత్తులు ..మండిపడ్డ బీద రవిచంద్ర

**నెల్లూరు నవంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి నారా.లోకేష్ పాదయాత్ర చేస్తాను అని ప్రకటించడంతోనే వైకాపా ఎమ్మెల్యే తోడబుట్టిన వ్యక్తి బహిరంగంగా హత్యలు చేయడం మొదలు పెడితే అది లోకేష్ హత్యతోనే అని అనిన వ్యక్తిని ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం పోలీసులు వైకాపా తొత్తులుగా మారిపోయారనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర మండిపడ్డారు. సోమవారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్, నగర నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని, ఆర్టీఎస్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్‌లు మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే బంధువు మాటలను సుమోటోగా తీసుకుని అతనిపై చర్యలు తీసుకోకుండా వాట్సాప్‌ల్లో వచ్చిన పోస్టులను ఏవరైనా టీడీపీ కార్యకర్త దానిని పోస్టు చేస్తే వెంటనే సిబిసిఐడి నుండి డిజిపి, డిఎస్పీల దాకా మాజీమంత్రుల నుంచి కార్యకర్తల వరకు ఎవరిని వదలకుండా అర్థరాత్రులు లేని పోని కేసులు పెట్టి పోలీసులు నమోదు చేస్తున్నారని వారు ఆరోపించారు. రాష్ట్రంలో ఎమి జరిగినా నా మీద నెట్టివేయడం టీడీపీ వాళ్ళకి అలవాటు అయిపోయిందని నగర ఎమ్మెల్యే అంటున్నాడని, నగర సిఐ నాయక్ టీడీపీ నేతల ఇళ్ళకి కేసులు ఉన్నాయో లేదో తెలియదని ఆయన ఎందుకు నాయకుల ఇళ్ళకు తిరుగుతున్నాడని ప్రశ్నించారు. మామిడాల.మధు, నాగేంద్రలను ఎందుకు పోలీసుస్టేషన్‌లో ఎందుకు పెట్టారని నిలదీశారు. కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి జరిగిన సంఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. అనిల్‌కుమార్ మితిమీరి అహంకారంతో మాట్లాడుతున్నాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నగరంలో పదే పదే టీడీపీ నాయకులపై వేధింపులు, సుధాకర్, సాభిర్‌ఖాన్, తిరుమలనాయుడులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. నగరంలో టీడీపీ నాయకులే లక్ష్యంగా కేసులు రిజిస్టర్ చేసి అరెస్టులు చేస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎవరైనా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వాళ్ళని కూడా వైకాపా నేతలతో కుమ్మకై పోలీసులు ఫోన్లులో బెదిరిస్తున్నారని తెలిపారు. కోటంరెడ్డి దాడిపై టీడీపీ ఉన్న సమాచారం మేరకు నా చుట్టూ ఉన్నవాళ్ళని బెదిరిస్తున్నారని గతంలో జరిగిన సమావేశంలో తెలిపారన్నారు. కేసులుంటే వెంటనే వారిని స్టేషన్‌కి పిలిపించి విచారించి అరెస్టు చేయాలని అంతే కాని బెదిరింపులు ఎందుకన్నారు. నగరంలో చాలా నీతివంతమైన పాలన జరుగుతున్నట్లు ఎక్కడ పోలీసుల వేధింపులు లేనట్లు చంద్రబాబునాయుడు, అచ్చెన్నాయుడు, లోకేష్, శ్రీనివాసులరెడ్డిలపై దాడి జరిగితే వాటిపై టీడీపీ స్పందిస్తే అచ్చెన్నాయుడుని వ్యక్తిగతంగా మాట్లాడతారాని ప్రశ్నించారు. ఆయన శరీరాకృతి గురించి మాట్లాడడం ఎమ్మెల్యే అనిల్ మాట్లాడడం సరికాదని హితవు పలికారు. వైకాపా నాయకులను ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ సమావేశంలో చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, కంచర్ల.శ్రీకాంత్, అనురాధ, జన్ని.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## .రోగుల సేవలపై నిర్లక్ష్యం విడనాడాలి



**నెల్లూరు నవంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** పెద్దాసుపత్రికి వెళ్తే పెద్ద, పెద్ద డాక్టర్లుంటారు. మంచి వైద్యం అందుతుందనే ఆశతో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి నిరుపేద రోగులు వస్తుంటారు. వారి పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవరి ప్రభుత్వ మెడికల్ కళాశాల, పెద్దాసుపత్రి అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ కాకుటూరు.లక్ష్మీసునంద పేర్కొన్నారు. సోమవారం ఆమె ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు చేశారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న రోగి పుట్టయ్య కనిపించారు. ఆయనకు పరీక్షల నిమిత్తం ఆపరేషన్ థియేటర్‌లో వేసే డ్రస్సు వేశారు. క్యాన్సర్ ఉందని తెలుసుకున్న డాక్టర్లు క్యాన్సర్ ఆసుపత్రికి వెళ్ళాలని సూచించారు. అయితే కనీసం ఆ దుస్తులను తొలగించలేదు. డిశ్చార్జి ప్రక్రియ జరగలేదు. కనీసం స్ట్రెచర్‌ను కూడా పంపలేదు. రోగి సహాయకులే అతి కష్టం మీద మిద్దె మీద వార్డు నుంచి కిందకు తీసుకుని వచ్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న లక్ష్మీసునంద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. వార్డు వద్దకు వెళ్ళగా అక్కడ ముగ్గురు నర్సింగ్ సిబ్బంది వార్డులోని సీటింగ్ గది దగ్గర కాకుండా గది లోపల ఉన్నారు. దీంతో లక్ష్మీసునంద వారిని పిలిచి ఇదేనా రోగుల పట్ల సేవ చేయడం అని నిలదీశారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఒక రోగిని గాలికొదిలేస్తారా మీఇంటిలోని సభ్యులకు జరిగితే ఇలాగే చేస్తారా అని నిలదీశారు. వైద్యానికి ప్రభుత్వం రూ.కోట్లు, కోట్లు ఖర్చు చేస్తున్నా మీలాంటి వారి వల్ల చెడ్డపేరు వస్తుందని మండిపడ్డారు. అనంతరం డాక్టర్లను పిలిచి ఆరోగి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. దగ్గరుండి ప్రభుత్వ ఆసుపత్రి అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి, రోగిని క్యాన్సర్ ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. అడ్మినిస్ట్రేషన్ అధికారులైన డాక్టర్లు నరేంద్ర, కళారాణి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ శక్తి గణపతి నూతన విగ్రహ ప్రతిష్ట 1న

**మర్రిపాడు, నవంబర్28 ప్రభాతవార్త:** మండలంలోని డిసిపల్లిలో డిసెంబర్ 1వ తేదీన శ్రీ పంచముఖ శక్తి గణపతి నూతన విగ్రహ ప్రతిష్టను డిసెంబరు 1వ తేదీన జరుగుతుందని డిసిపల్లి గ్రామస్తులు తెలిపారు. ఈప్రతిష్టను బద్వేల్‌కుచెందిన బ్రహ్మశ్రీ కనుమళ్ళ సత్యనారాయణ శర్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈఉత్సవాలు 1నుండి3వ తేదీ వరకు జరుగుతాయన్నారు. డిసెంబరు1న గురువారం సాయంత్రం 4గంటలకు గంగానయనము, గణపతి పూజ, పంచగవ్యప్రాశణము, రక్షా బంధనము, 2న ప్రాతఃకాలపూజ, జప, పారాయణము, మహోన్నవనము, ధాన్యాధివాసం, పుష్పశయదివాసములు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారని, 3వ తేదీ ప్రాతఃకాల పూజ, దీక్షా హోమం, సర్వదర్శనం జరుగుతాయన్నారు.

# ఓటరు జాబితా అభ్యంతరాలపై క్షుణ్ణంగా పరిశీలించాలి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:** ఈ నెల 9న ప్రచురితమైన ఓటరు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండిఎస్ సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఇఆర్‌వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్‌పై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ డిసెంబరు 3, 4 తేదీలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని, ఇందులో జనాభా, ఓటరు జాబితా నిష్పత్తి సరిపోల్చి పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. చనిపోయిన వారిని ఓటరు జాబితా నుంచి తొలగించే విషయంలో పద్ధతి ప్రకారం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఓటరు కార్డుకు ఆధార్‌కార్డు అనుసంధాన ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయుటలో అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. ఫారం 6, 7, 8లకు సంబంధించి నోటీసు బోర్డులో ఉంచి బిఎల్‌వోల వారీగా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం, జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, కందుకూరు సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, డిఆర్‌వో వెంకటనారాయణమ్మ, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్‌డీవోలు మాలోల, శీనా నాయక్, కరుణ కుమారి, జెడ్పి సీఈవో చిరంజీవి, డ్వామా పీడీ వెంకటరావు, టిజిపి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధాకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వైఎస్ఆర్ పార్టీ మురళీధర్‌రెడ్డి, టిడిపి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ బాలసుధాకర్, బిజెపి కాళేశ్వరరావు, సిపిఎం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి తొలి ప్రాధాన్యత



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, రైతులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. సోమవారం ఉదయం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల వడ్డీ రాయితీ కింద రబీ 2020-21, ఖరీఫ్ 2021 లో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 8,22,411 మంది రైతులకు రూ. 160.55 కోట్లు, 2022 జులై - అక్టోబరు మధ్య కురిసిన అధిక వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన 45,998 మంది రైతులకు రూ. 39.39 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారులైన రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్‌రాజు, జిల్లా ఉద్యానశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్, వ్యవసాయశాఖాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ సున్నా వడ్డీ పంట రుణాలు పథకం కింద జిల్లాలోని 25,695 మంది రైతు లబ్దిదారులకు సంబంధించి రూ. 5.75 కోట్ల మెగా చెక్కును, అలాగే రైతుల పంట నష్టపరిహారం కింద 256 మంది రైతు లబ్దిదారులకు రూ. 15.74 లక్షల మెగా చెక్కును లబ్దిదారులకు అందజేశారని తెలిపారు. వ్యవసాయ సాగు అవసరాలకు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించిన రైతులకు ఈ రోజు ముఖ్యమంత్రి సున్నా వడ్డీ రాయితీ కింద జిల్లాలో 25,695 మంది రైతులకు రూ. 5.75 కోట్లను, 2022 జులై - అక్టోబరు మధ్య కురిసిన అధిక వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన 256 మంది రైతులకు రూ. 15.74 లక్షలను వారి ఖాతాల్లో జమ చేయడం పట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశంతో ముందుగా ప్రకటించిన విధంగా క్యాలెండర్ ప్రకారం రైతులకు రైతు భరోసా పథకం, సున్నా వడ్డీ పథకం, పంట నష్టపరిహారం అందిస్తూ రైతు పక్షపాతిగా, రైతులకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉన్నారన్నారు.

## పెయ్యిదూడల ఉత్పత్తి పథకం రైతులకు లాభసాటి



**కలువాయి నవంబర్ 28 ప్రభాతవార్త** పెయ్యిదూడల ఉత్పత్తి పథకం ద్వారా ఎంతో లాభసాటి చేకూరుతుందని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సోమయ్య తెలిపారు. కలువాయి పశువైద్యసంస్థ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ పి అన్నపూర్ణ ఆద్వర్యంలో సోమవారం స్దానిక వైద్యశాల నందు పెయ్యిదూడల ఉత్పత్తి పథకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ డాక్టర్ సోమయ్య ఈ పథకం యొక్క ఉద్దేశం పెయ్యిదూడలు పుట్టించడం యొక్కలక్ష్యాలు,ఆయా గ్రామాల ఎంపిక, లబ్దిదారులతోపాటు పశువుల ఎంపిక,లింగ నిర్దారణ,వీర్యనాలుకల రకములు, వాటి ఖర్చులతోపాటు సబ్సిడి,ఈ పథకం అమలు విధానంతోపాటు పలు సూచనలను వైద్యులకు సిబ్బందికి తెలియజేశారు.ఈకార్యక్రమంలో దాచూరు చేజర్ల,పీలేరు,చింతలాత్మకూరు,వైద్యులు సిహెచ్ కృష్ణమోహన్,పి రాజేష్, కృష్ణ ప్రసాద్,గంగాదర్‌రావుతోపాటు కలువాయి,చేజర్ల పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## హత్యకేసు విచారించిన డిఎస్‌పి

**సీతారామపురం నవంబర్ 28 ప్రభాతవార్త** స్దానిక ఆదర్శ పాఠశాల సమీపాన గల ఒ నివాసంలో శనివారం అర్ధరాత్రి హత్య జరిగిన ప్రదేశాన్ని కేసు దరా ్యప్తులో బాగంగా సోమవారం కావలి డిఎస్‌పి ఎం.వెంకటరమణ పోలీస్ సిబ్బందితో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కడపజిల్లా కాశీనాయన మండలం కొండ్రారాజు పల్లి గ్రామానికి చెందిన తంబూరు సుబ్బారావు (28) అనే వ్యక్తి పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ళ గ్రామంలోని బెస్తకాలనీకి చెందిన పఠాన్ మొహురీస్సాతో గత కొన్ని సంవత్సరాలుగా వివాహేతర సంబంధం జరుపుతున్నాడు. ఇటీవల తరచు ఇరువురికి మనస్పర్ధలు వచ్చి గోడవలు పడుతున్నారు.శనివారం అర్ధరాత్రి సీతారామపురంలోని అదర్శ పాఠశాలలో గల వారి సొంత నివాసంలో సుబ్బారావును హత్య చేసి ఘటనా స్థలానికి సమీపాన గల ముళ్ళ పొదలలో వారి వెంట తెచ్చుకున్న ద్విచక్రవాహనంపై మృతదేహాన్ని ఉంచి పెట్రోలు పోసి తగలపెట్టినట్లు ప్రాధమిక విచారణలో తేలింది,కేసు దర్యాప్తులో ఉందని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఉదయగిరి సిఐ గిరిబాబు, సీతారామపురం,వరికుంటపాడు ఎస్ఐలు కె కిషోర్‌బాబు, బాలు మహేంద్రనాయక్,ఉన్నారు

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పూలే



**నెల్లూరు నవంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహావ్యక్తి మహాత్మాజ్యోతిరావు పూలే అని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్‌లు కొనియాడారు. సోమవారం నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి, నగరంలో బాలాజీనగర్ రోడ్డులో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల ఏళ్ల తరువాత కూడా జ్యోతిరావుపూలే త్యాగాలను స్మరించుకుంటూ ఉన్నామన్నారు. ఆయన చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. వెనుకబడిన తరగతులు, దళితులకు, మహిళలకు చదువు అవసరం లేదన్న సమయంలో జ్యోతిరావు ముందుకు వచ్చి వారికి చదువు చెప్పిన వ్యక్తన్నారు. కులమతాలకు అతీతంగా పోరాడి రాజకీయంగా, ఆర్థికంగా ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్, జ్యోతిరావు పూలే, ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దళితుల పట్ల అంటరానితనం ఉన్న రోజుల్లో సావిత్రిభాయి పూలే ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాజానాయుడు, సుబ్బరాజు, రేవతి, ఉప్పు.భాస్కర్, పాలిశెట్టి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక దాడులను పూర్తి స్థాయిలో అరికట్టాలి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:** మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులను పూర్తి స్థాయిలో అరికట్టాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో మహిళలు, బాలల సంరక్షణకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి డిసెంబరు 10వ తేదీ వరకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత ఐసిడియస్ ఆధ్వర్యంలో చేపడుతున్న బేటీ బచావో బేటీ పడావో, మహిళల, బాలల సంరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను ఐసిడియస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ వచ్చే నెల 10వ తేదీ వరకు చేపట్టనున్న ఈ అవగాహన కార్యక్రమల్లో సంబంధిత అధికారులందరూ క్షేత్ర స్థాయిలో పాల్గొని మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు జరగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం మహిళల, బాలల సంరక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో చిరంజీవి, డిపివో ధనలక్ష్మీ, మెప్మా పీడీ రవీంద్ర, సమగ్రశిక్ష పీవో ఉషారాణి, ఇన్‌చార్జ్ డీఈవో సుబ్బారావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఐసిడియస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పూలే 132వ వర్ధంతి



**నెల్లూరు టౌన్, నవంబరు 28, ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ ఫెడరేషన్ చైర్‌పర్సన్, రాష్ట్ర అధ్యక్షులు తమ్మిశెట్టి చక్రవర్తి సూచనల మేరకు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు గంధం అంకయ్య ఆధ్వర్యంలో శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల వారిని అగ్రవర్ణాల నుంచి కాపాడిన మహనీయుడు, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడడమే ప్రథమ కర్తవ్యమని ప్రజలను చైతన్యపరచిన మహోన్నత వ్యక్తి శ్రీ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చరిత్రకు ఎక్కారన్నారు. మహిళలకు విద్య యొక్క ఆవశ్యకతను ఆ రోజుల్లోనే తెలియపరచి మహిళలను, బాలబాలికలను, విద్యావంతులుగా తీర్చిదిద్దినటువంటి గొప్ప మహానుభావురాలేనని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి మొగల్ అస్లాం బాషా మాట్లాడుతూ ఈ దేశంలో నిర్బంధ విద్యాచట్టం ఉన్నప్పటికీ దానిని సక్రమంగా అమలు చేయకపోవడం వలన వెనుకబడిన తరగతుల వారికి సరైన విద్యను విద్య అవకాశాలు దక్కడంలేదని ఆవేదన చెందారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భీమవరం వెంకటేశ్వర్లు, రూరల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎం.కృష్ణయ్య, బుచ్చి మండలం అధ్యక్షుడు తుమ్మల ప్రసాద్, పొదిలి మోహన్, డాక్టర్ కరిముల్లా, రమేష్, ఉప్పుటూరు భాస్కర్, కొడవలూరు సుధాకర్, గుత్తి బుజ్జి, గట్టు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావ్ పూలే సంఘ సంస్కర్త




**నెల్లూరు టౌన్, నవంబరు 28, ప్రభాతవార్త:** స్త్రీలు, కింది కులాల వారు చదువుకుని విజ్ఞానవంతులైతేనే సామాజిక దురాచారాలు పోతాయని నమ్మిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు బి.వి.నగర్‌లోని ట్రస్టు కార్యాలయం నందు జ్యోతిరావు పూలే వర్ధంతి జరిగింది. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామరాజు మాట్లాడుతూ థామస్ పయినే రచించిన రైట్స్ ఆఫ్ మెన్ అనే గ్రంథం పూలే గారిపై ఎంతగానో ప్రభావం చూపిందని వివరించారు. ట్రస్టు సెక్రటరీ కె.మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ 1848లో భారతదేశ సాంఘిక సంస్కరణల స్వరూపాన్ని మార్చిన సంఘటన జరిగింది. పూలే అగ్రవర్ణానికి చెందిన మిత్రుని ఇంట వివాహానికి వెళ్లి ఊరేగింపులో పాల్గొన్నారు. అక్కడి అగ్రవర్ణ పెద్దలు తక్కువ కులం వాడివి మాతో కలిసి నడుస్తావా అంటూ తిట్టి అవమానించారు. వీరిలో ఆనాడు కొత్త ఆలోచనలు అంకురించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిధర్‌రెడ్డి, శ్రీనివాసులు, నవీన్‌రెడ్డి, ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కళాజాత ఎయిడ్స్‌పై అవగాహన



నెల్లూరు టౌన్, నవంబరు 28, ప్రభాతవార్త: కళాజాతచే హెచ్ఐవి ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐ.శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం నెల్లూరు నగరంలోని గాంధీ పార్కులో ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేసి ఈ వ్యాధులు ఎలా సంక్రమిస్తాయి, వ్యాధులు సోకకుండా ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి నివారణ మార్గాలు తదితర అంశాలపై కళాజాత బృందాలు ప్రజలకు కళ్లకు కట్టినట్లు ప్రదర్శనలు నిర్వహిస్తూ ఈ వ్యాధుల పట్ల ప్రజలను, ముఖ్యంగా యువతను అప్రమత్తం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు నగరం, గాంధీ పార్కులో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధులపై కళాజాతచే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా హిజ్రా సంఘం అధ్యక్షురాలు ఆర్.అలేఖ్య, ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్‌కుమార్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న భరత్‌కుమార్

**నెల్లూరు నవంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం :** మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా నగరంలోని మినిబైపాస్ రోడ్డులో ఉన్న జ్యోతిరావుపూలే దంపతులకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.శ్రీనివాసులు, దాసరి.రాజేంద్రబాబు, ముని, సురేష్, పిడుగు.లోకేష్, అశోక్‌నాయుడు, శ్రీహరి, దాసరి.ప్రసాద్, గిరికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధికి విశేష కృషి చేసిన పూలే

**నెల్లూరు నవంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం**బీసీల అభ్యున్నతికి విశేష కృషి చేసిన వ్యక్తి స్వర్గీయ మహాత్మాజ్యోతిరావు పూలే అని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు అన్నారు. సోమవారం నగరంలోని మినిబైపాస్ రోడ్డులో ఉన్న జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల మహిళలు చదువుకోవాలని ఆరాటపడిన మహోన్నత త్యాగశీలి పూలే అన్నారు. ప్రజల్లో తర తమ భేదం అనేది రాకుండా ఉండేందుకు పూలే పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం.గణేష్‌కుమార్, కంచి.మల్లికార్జునరెడ్డి, వేణుగోపాల్, సిద్ధకళాచారి, ఖజానా బ్రహ్మయ్య, కె.భాస్కర్, మన్నారుస్వామి, జి.నాగార్జున, రమేష్, చంద్ర, ఆనంద్, పనబాక.రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



**ఉలవపాడు, నవంబరు 28, ప్రభాతవార్త :** భారతమాత ముద్దుబిడ్డ, సామాజిక సంస్కర్త, అంటరానితనాన్ని రూపుమాపేందుకు విశేష కృషి చేసిన మహోన్నతుడు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కరేడులో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల అభ్యునతికి పాటుపడిన మహనీయుడు జ్యోతిరావుపూలే



**నెల్లూరు,నవంబరు28 ప్రభాతవార్త-విద్య :** బడుగుబలహీన వర్గాల అభ్యునతికి, పాటుపడిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని ఆయన ఆశయసాధనకోసం యువత కృషిచేయ్యాలని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్ పేర్కొన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా జనసేన ఆద్వర్యంలో సోమవారం నగరంలోని స్థానిక పూలే దంపతుల విగ్రహాలకు ఆయన మూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతు సమాజంలోని దురాచారాలు, అంటరాని తనం, అక్షరాస్యత వంటి చెడు అవలక్షణాలను పారదోలేందుకు పూలే ఎంతో కృషిచేశారన్నారు. మహిళా వివక్షత, కుల వివక్షత వంటి వాటిని రూపుమాపేందుకు సైతం అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. దేశంలో మహిళలకు చదువు అవసరం అని వారిలో అవగాహన కల్పించి వారి అభివృద్ధికి సైతం పూలే దంపతులు పాటుపడ్డాడన్నారు. తన భార్యకు చదువు నేర్పించి మహిళా అధ్యాపకురాలిగాచేసి సమాజంలో మహిళలలకు సమానత్వం కల్పించిన ఉత్తములు ఆయననే నని కోనియాడారు. నేడు మహిళలు కూడా పురుషులతోపాటూ సమానంగా రాణిస్తున్నారంటే అందుకు కారణం నాటి పూలే దంపతుల కృషేనని స్పష్టంచేశారు. యువత అవలక్షణాలకు అలవాడు కాకుండా మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రశాంత్‌గౌడ్, ఇంతియాజ్, రాజా, కంతర్, వరకుమార్, హేమచంద్ర , ప్రభు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలు అనుసరణీయం



**కావలి, నవంబరు 28 ప్రభాతవార్త:** భారతమాత ముద్దుబిడ్డ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుఫూలే ఆశయాలు అనుసరణీయమని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుఫూలే విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 132వ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాలేపాటి మాట్లాడారు. మహిళలకు విద్య అవసరమని గుర్తించి వారి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దారన్నారు. ఆయన ఆశయాల్ని తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ కావలి పట్టణ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీ, టిడిపి నేతలు జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్‌బాబు, మన్నవ రవిచంద్ర, శానం హరి, కుందుర్తి కిరణ్‌కుమార్, ఏగూరు చంద్రశేఖర్, బొట్లగుంట శ్రీహరినాయుడు, తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం నుంచి ప్రదర్శనగా ట్రంకురోడ్డులోని జ్యోతిరావుఫూలే విగ్రహం వరకు వచ్చారు.

## క్రీడా మైదానాల ప్రైవేటీకరణను వెంటనే నిలుపుదల చేయాలి



**కావలి, నవంబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వున్నటువంటి క్రీడా మైదానాల్ని ప్రైవేటీకరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పి.పెంచల నరసింహం, నాయకులు యర్రంశెట్టి ఉదయ్, జాన్సన్, మాధవ్, క్రాంతికుమార్, యర్రంశెట్టి ఆదిత్యరామ్, తదితరులు పాల్గొని మాట్లాడారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లు అయిందన్నారు. పాదయాత్రలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. విద్యార్థులు, పిల్లలు, క్రీడాకారులు ఆడుకునే క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియాలను కూడా ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడం దారుణమన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వున్న ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలోని స్మిమ్మింగ్ ఫూల్‌ను నెలకు లక్షా 30 వేలు చొప్పున మూడు సంవత్సరాల పాటు ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇచ్చారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు సంవత్సరానికి 8 వేలు అయితే ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడంతో 16 వేలు అయిందన్నారు. అంతేకాకుండా స్టేడియంలో వున్న ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్ పది కోర్టులను నిర్మించడానికి కోటి 60 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు. ఇప్పుడు దానిని కారు చౌకగా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పేందుకు రంగం సిద్దం చేయడం అన్యాయమన్నారు. పేద క్రీడాకారులు ప్రాక్టీస్ చేయాలంటే ఖర్చు భరించలేక క్రీడలకు స్వస్తి చెప్పే దుస్థితి దాపురిస్తుందన్నారు. ప్రైవేటీకరణను నిలుపుదల చేసి కొత్తగా క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు.

## ఆట్రాసిటీ కేసును విచారించిన డియస్పీ



**వింజమూరు,నవంబర్28ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకల గ్రామానికి చెందిన నలతోటి పూర్ణిమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కావలి డియస్పీ ఎం.వెంకటరమణ సోమవారం విచారించారు . గుండెమడకలకు చెందిన నలతోటి పూర్ణిమ కుటుంబ సభ్యులకు చెందిన సర్వే నెంబర్ 736-2లో ఒక ఎకరా పొలం ప్రభుత్వం మంజూరు చేసింది. ఆపొలంలోకి చీమల శ్రీనివాసులురెడ్డి ఆక్రమించుకునేందుకు ప్రయత్నించగా పూర్ణిమ కుమారుడు నరేంద్ర ఈనెల 23వ తేదీన శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించాడు. దాంతో శ్రీనివాసులురెడ్డి పొలం తనదని అడ్డువస్తే అంతుచూస్తానని బెదిరించి , కులంపేరుతో దూషించి , దౌర్జన్యంగా సర్వే రాళ్ళను పెరికివేశాడు. దాంతో పూర్ణిమ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కావలి డియస్పీ , కలిగిరి సిఐ సాంబశివరావ్, వింజమూరు ఎస్ఐ జంపాని కుమార్, ఎఎస్ఐ సుబ్రహ్మణ్యంలు సంఘటనా స్థలానికి వెళ్ళి కేసును విచారించారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ నారాయణ ,సుభాని, పోలీసులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణం.. మంత్రికి ధన్యవాదాలు



**మనుబోలు, నవంబరు 28 ప్రభాతవార్త:** మండలంలోని కొండూరు సత్రం గ్రామంలో సోమవారం శరవేగంగా సిమెంటు రోడ్డు పనులు ఆ గ్రామ ఉపసర్పంచ్ ఆవుల తులసీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో మొదలయ్యాయి. సెప్టెంబరు నెలలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు కాకాణి గోవర్దన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా కొండూరుసత్రం విచ్చేశారు. ఈ సందర్భంగా సత్రంలో సిమెంటు రోడ్డు లేక తీవ్ర అసౌకర్యంగా వుందని మంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి సిమెంటు రోడ్డుకు ఐదు లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో సిమెంటు రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పంచాయతీరాజ్ డిఇ, ఇన్‌చార్జ్ ఎఇ సూర్యచంద్రశేఖర్ సిమెంటు రోడ్లను పర్యవేక్షించారు. మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డికి సత్రం ప్రజలు రుణపడి వున్నారని ఉపసర్పంచ్ ఆవుల తులసీరామ్ యాదవ్ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమ లే అవుట్‌లపై చర్యలు



**వింజమూరు,నవంబర్28ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా చూపి అక్రమ లే అవుట్‌లు వేసినవారిపై చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వింజమూరు పట్టణ సమీపంలో , మండలంలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ భూములను కొంతమంది రియల్టర్లు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి యధేచ్ఛగా లే అవుట్‌లు వేసి క్రయవిక్రయాలు జరుపుతున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. వ్యవసాయ భూములను కొని వ్యవసాయేతర భూములుగా మార్చిన సందర్భంగా ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుం చెల్లించకుండా ఎగవేస్తున్నారన్నారు. అటువంటి లేఅవుట్‌లకు నోటీసులు ఇచ్చి కన్వర్జెన్షన్ ఫీజ్ 5శాతం, అపరాధరుసుం 5శాతం చెల్లించాలని నోటీసులు జారీ చేశామన్నారు. సకాలంలో చెల్లించకుంటే రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామన్నారు. అసైన్డ్‌భూముల బదిలీ నిషేద చట్టం 1977 సెక్షన్ 4కింద భూ యజమానులకు నోటీసులు ఇచ్చి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఇప్పటివరకు 55 లేఅవుట్‌లు కన్వర్జేషన్ ఫీజు చెల్లించలేదన్నారు. నోటీసులు జారీచేసిన 15రోజుల లోపు లేఅవుట్ దారులు రెవెన్యూ కార్యాలయానికి వచ్చి సమాధానం ఇవ్వాలన్నారు . లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .

## విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



**వింజమూరు,నవంబర్28ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సోమవారం ఎబివిపి ఆధ్వర్యంలో నిరసన , ఆందోళనా కార్యక్రమాలను చేపట్టారు. ఈసందర్భంగా ఎబివిపి మండల కన్వీనర్ మణికంఠ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో నేనున్నాను-నేను విన్నాను అని చెప్పి కల్లబొల్లిమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేడు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందారన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన సరైన సమయంలో విద్యార్థులకు అందించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. జిఒ నెంబర్ 77ను రద్దుచేసి పిజి విద్యార్థులకు కూడా ఫీజ్ రీయంబర్స్‌మెంట్ వర్తించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించాలన్నారు .రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి విష్ణు, సహాయ కార్యదర్శి ప్రభ, హాస్టల్ కన్వీనర్ మణిచంద్, కోకన్వీనర్ మహేష్, కళాశాల కన్వీనర్ వంశీ, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశంలో తొలి విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే

**నెల్లూరు టౌన్, నవంబరు 28, ప్రభాతవార్త:** భారతదేశ తొలి సామాజిక విప్లవకారుడు, తత్వవేత్త మహాత్మ జ్యోతిరావ్ పూలే అని బహుజన ప్రజా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువ న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య అన్నారు. సోమవారం ఆయన నెల్లూరు నగరంలోని మహాత్మా జ్యోతి రావు పూలే, సరస్వతిబాయ్ పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక అసమానతలు తొలగిపోవడానికి జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి జ్యోతిరావ్ పూలేను కొనియాడారు. అదేవిధంగా దేశంలో స్త్రీలకు పురుషులకు సమాన హక్కులు కోసం ఎనలేని కృషి చేసి మనుషులు మహోన్నతులుగా ఎదగాలంటే విద్య ఒక్కటేనని నమ్మి అలాంటి విద్య దేశ ప్రజలందరికీ అందాలని ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా నిర్విరామంగా పోరాడారని తెలిపారు. అదేవిధంగా వారి సతీమణి సావిత్రిబాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా స్త్రీల విద్య కోసం ఎనలేని కృషి చేశారని తెలుపుతూ అటువంటి మహనీయుల త్యాగాలను వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు తీసుకెళ్లి యువత సాంకేతిక రంగంగానే కాకుండా సామాజికంగా అసమానతలు లేని సమ సమాజంగా రూపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సతీష్ గోవిందు, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంగంకి ఎమ్మెల్యే మేకపాటి రాక

**సంగం నవంబర్ 28 ప్రభాతవార్త:** ఈనెల 29 వ తేదిన ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఉదయం 10 గంటలకు సంగం ఎంపిడిఓ కార్యాలయానికి వస్తున్నట్లు నాయకులు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయితీల నాయకులు,కార్యకర్తలు ఎంపిడిఓ కార్యాలయం కి రావాలని కోరారు. అనంతరం మద్యహ్నం 3.30 నిమిషాలకు తరుణాయి గ్రామంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంఎస్‌పి



**కావలి, నవంబరు 28 ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని పురస్కరించుకొని మథర్ థెరిస్సా స్ఫూర్తితో మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్‌పి) ఆధ్వర్యంలో సోమవారం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు మందా వెంకటేశ్వర్లు, అక్కిలిగుంట యేసుకత్నం, కత్తి శివయ్య, జానకి, చింతగుంట సుశీల, ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూరు కిరణ్‌కుమార్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు గద్దె దొరబాబు, చింతగుంట దిలీప్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఫుట్‌పాత్‌లపై చలికి వణుకుతున్న పేదలను గుర్తించి వారికి దుప్పట్లు అందజేయడం జరిగిందన్నారు. జ్యోతిరావుపూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

## ఆలా శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నేతలు



**కావలి, నవంబరు 28 ప్రభాతవార్త:** కావలి పట్టణ వెంగళరావునగర్‌లో నివసిస్తున్న ఆలా శ్రీనివాసులు నివాసానికి తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి నేతలు సోమవారం వెళ్లి పరామర్శించారు. శ్రీనివాసులు తండ్రి ఇటీవల మృతి చెందడంతో టిడిని నేతలు ఆలా నివాసానికి వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా వుండాలని కోరారు. మాలేపాటి వెంట టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, ఏగూరు చంద్రశేఖర్, కుందుర్తి కిరణ్‌కుమార్, పఠాన్ హనీఫ్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, శానం హరి, కావేటి శివ, ఉప్పాల మాలకొండయ్య, గోసు రవియాదవ్, ఇగుటూరి మాల్యాద్రి, చెన్నంశెట్టి పెంచలయ్య, గౌస్‌బాషా, మీరావలి, అంబటి కిషోర్, గొట్టిపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

## పేద దేవాంగ సంఘం కుటుంబానికి ఆర్థిక సహాయం



**బుచ్చి నవంబర్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని పేద దేవాంగులైన తాళ్ళ వెంకట్రావ్ కుటుంబానికి బుచ్చిరెడ్డిపాళెం దేవాంగసంఘం నాయకులు 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల తాళ్ళ వెంకట్రావ్ మృతి చెందిగా కుటుంబం జీవనాధారం కోల్పోయింది. ఈవిషయం తెలిసి జిల్లా దేవాంగుల సంఘం ఆశీస్సు లతో బుచ్చి దేవంగ సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఆకుటుంబాన్ని ఆదుకుంటామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో దేవాంగ సంఘం అద్యక్షులు పేనేటి సుబ్రమణ్యం, సెక్రటరీ గుంటూరు గిరి, పముజల ప్రతాప్, పన్నెం సుబ్బారావు, తాళ్ల నరసింహస్వామి, పేరిశెట్ల వెంకటరమణయ్య, పడవల అంజయ్య, బైన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గోన్నారు.

## పంటకాలువలకు మరమ్మత్తులు చేయాలి



**విడవలూరు నవంబర్ 28 ప్రభాతవార్త** విడవలూరు లోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి భవానమ్మ అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిదులు సమస్యల గురించి వివరించారు. మండలంలో వ్యవసాయం పనులు మమ్మురంగా మొదలైనాయి . అయితే పంటకాలువల ద్వారా సాగునీరు చాలా ఇబ్బంది కరంగా ఉందని ఎంతో నీరు వృదాగా పోతుందని ఎంపిటిసి, సర్పంచ్‌లు ఈవిషయాన్ని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. దీంతో ఇరిగేషన్ అధికారులు డిసెంబర్ 5 వ తేదిన పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం ఆయాశాఖాల అధికారులు జ్యోతిరావు పూలే వర్దంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ సు బ్రమణ్యం, ఎంఇఒ నాగపద్మ, తహసిల్దారు చంద్రశేఖర్, వ్యవసాయాధికారి వెంకటకృష్ణయ్య, జడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, మాజీ ఎఎంసి చైర్మెన్ పూండ్ల అచ్యుత్‌రెడ్డి, వైసిపి కన్వీనర్ బెజవాడ గోవర్దన్‌రెడ్డి, మండల గౌరవాద్యక్షులు నవీన్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు మండలంలోని ఎంపిటిసి సభ్యుల, సర్పంచ్‌లు పాల్గోన్నారు.

## ఎస్‌డబ్ల్యుపిసి స్థలాల పరిశీలన



**బిట్రగుంట, నవంబరు 28 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ముంగమూరు, కోవూరుపల్లి గ్రామాలలో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్లను నిర్మించేందుకు అనువైన స్థలాల్ని సోమవారం ఆయా గ్రామ సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఉపాధి హామీ కావలి ఎపిడి మృదుల పరిశీలించారు. ఇంత వరకు ఈ గ్రామాలలో ఎస్‌డబ్ల్యుపిసి సెంటర్లను ఏర్పాటు చేయడంలో స్థలాల ఎంపికలో జాప్యం జరిగిందని త్వరితగతిన వీటిని ఏర్పాటు చేసి నిర్మాణాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. కడనూతల గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ నిర్మాణం అసంపూర్తిగా వుండటంతో దానిని వెంటనే పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఆమె వెంట ఎంపిడివో గోవిందరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావుపూలే జీవితం ఆదర్శప్రాయం



**కావలి రూరల్, నవంబరు 28 ప్రభాతవార్త** సామాజిక రుగ్మతలపై అలుపెరగని పోరాడిన సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే జీవితం ఆదర్శప్రాయమని డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని 8వ వార్డు మున్సిపల్ పాఠశాలలో సోమవారం మహాత్మా జ్యోతిరావుపూలే వర్దంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొడ్ల మనోహర్‌రెడ్డి మాట్లాడారు. జ్యోతిరావుపూలే మహారాష్ట్రలో జన్మించి ఆనాటి సాంఘిక దురాచారాలపై పోరాడి అందరికి చదువు అందించి మహిళాభ్యుదయం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని ఆయన సేవలను కొనియాడారు. డైరెక్టర్ కె. తాతిరెడ్డి మాట్లాడుతూ జ్యోతిరావుపూలే తన జీవిత భాగస్వామి సావిత్రిబాయి ఫూలేకి చదువు చెప్పించి వారు కలిసి ఆనాటి పరిస్థితులపై, సాంఘిక దురాచారాలపై పోరాడి జీవితాంతం ఆదర్శమూర్తులుగా సమాజం కోసం పాటుపడిన మహనీయులుగా జీవించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు సుజాత, స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవ సలహాదారు యం. మాలకొండారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 30 నుంచి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం

**బిట్రగుంట, నవంబరు 28 ప్రభాతవార్త** బోగోలు మండలంలో బోగోలు బిట్-3 సచివాలయ పరిధిలో ఈ నెల 30 నుంచి నవంబరు 2వ తేది వరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొనున్నట్లు మండల వైసిసి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు తెలిపారు. ఎమ్మెల్యే పాల్గొనే ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టీడీపీ నేత కుటుంబాన్ని పరామర్శించిన చేజర్ల



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు పృధ్వీ శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పాటూరులోని వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి శ్రీనివాసులు విశ్రాంతి లేకుండా పనిచేశారని, అటువంటి వ్యక్తి ఆకస్మిక మరణం పార్టీకి కూడా తీరని లోటేనన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవీంద్రరెడ్డి, రవికుమార్, సోమా గోపాల్, మల్లికార్జున, శ్రీనివాసులు, విజయ్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జ్యోతిరావ్‌పూలే వర్ధంతి వేడుకలు



**అనంతసాగరం, నవంబర్28ప్రభాతవార్త:** మండలంలోని అనంతసాగరం సిచవాలయం బిట్-1, రేవూరు బాలుర వసతిగృహంలో సోమవారం మహాత్మాజ్యోతిరావ్ పూలే 132వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రేవూరు బాలుర వసతిగృహంలో వార్డెన్ నిరంజన్ మాట్లాడుతూ జ్యోతిరావ్‌పూలే ఆశయాలను లక్ష్యాలను గురించి వివరించారు. ప్రతి విద్యార్థి పూలేను ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. అనంతసాగరం సచివాలయం బిట్-1 పంచాయతీ కార్యదర్శి మోహన్‌కిషోర్ మాటాల్డఉతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్‌పూలే అన్నారు. ఈకార్యక్రమంలో వెలిశెట్టి నారాయణ, , ఒంటేరు మల్లిఖార్జున, గుత్తి పెంచలయ్య, విష్ణు, గ్రంథాలయ భాండాగారి నారాయణరావ్ పాల్గొన్నారు.

## మాకు ప్యాకేజి పంపిణీ చేయండి



**ముత్తుకూరు, నవంబర్28, ప్రభాతవార్తః** మండలంలోని కృష్ణపట్నం పంచాయతి చుట్టుప్రక్కల పరిశ్రమల కాలుశ్యంవల్ల నానా ఇబ్బందులు పడుతున్నామని కృష్ణపట్నం గ్రామస్తులు సోమవారం తహసిల్ దార్ కార్యాలయం ఎదుట ధర్నానిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు రా గాల శివకృష్ణ మాట్లాడుతూ గతంలో టి.డి.పి హయాంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరిశ్రమల ప్రభావిత కొన్ని గ్రామాలకు షుమారుగా 43వేల రూపాయలకు పైగా పంపిణీచేయడం జరిగింద న్నారు. ఐతే ఇపుడీప్రభుత్వం నాన్ ఫిషర్‌మెన్ కింద మండలంలోని 20 పంచాయతీలలో 25వేల రూ పాయల చొప్పున పంపిణీచేయడం జరిగిందని గతంలో సెంబన్ నిధికి సంబందించి 209మందికి 43వేల రూపాయలకు పైగా పంపిణీచేశారని ప్రస్తుతం ఆజాబితా ప్రకారం 50మందిక 25వేల వంతున పంపిణిచేశారని మిగిలిన వారికి పంపిణిచేయక పోవడంలో ఆంతర్యమేమిటని అదికారులను ప్రశ్నించారు. అనంతరం తహసిల్‌దార్ మనోహర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. తహసిల్‌దార్ మాట్లాడుతూ మీసమస్యను ఉన్నతస్తాయి అధికారులదృష్టికి తీసుకెళతామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాగాల. శ్రీకాంత్, శ్యామ్, సెంబన వర్గాలవారు పాల్గొన్నారు.


## అభివృద్ధికి పెద్దపీట






**జలదంకి, నవంబర్28, ప్రభాతవార్తః** మండల పరిధిలోని అన్ని పంచాయతీలను అభివృద్ధి పదంలో నడిపించేందుకు అందరం కృషిచేస్తామని ఎం.పి.పి గోచిపాతల వెంకటరమణయ్య అన్నారు. సోమవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయా సమావేశపు మందిరంలో మండల సర్వసభ్యసమావేశం జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన ఆయన పలు గ్రామాలలో సమస్యలు నెలకొని వున్నాయని వాటిని ఆయా సభ్యుల సహకారంతో పరిష్కరిస్తామని చెప్పారు. అందుకు 50లక్షల పైచిలు నిధులు అవసరమని గుర్తించామని కావున సభ్యుల ఆమోదం తెలపాలని కోరి ఆమోదింపజేశారు. ఈసందర్బంగా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని గూర్చి అధికారులు వివరించారు. కొన్ని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పదక పనులు తూతూ మంత్రంగా జరుగుతున్నాయని కొందరు సభ్యులు సభలోప్రస్తావించి పెదవి విరిచారు. విద్యుత్ సమస్యలు నెలకొన్నాయని ముఖ్యంగా స్తంబాలు కొరత వుందని సభదృష్టికి తీసుకువచ్చారు. అందుకు సంబందించి ట్రాన్స్‌కోఎ.ఇ చంద్రశేఖర్ వివరిస్తూ సిబ్బంది కొరత కారణంగా కొన్నిసమస్యలు నెలకొన్నాయని త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, జట్.పి.టి.సి మేదరమెట్ల శివలీలమ్మ, ఎం.పి.టి.సి సభ్యులు, సర్పంచ్‌లు, సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి. ఎం.పి.డి.ఇ శ్రీధర్, తహసిల్‌దార్ పద్మావతి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాసిరకం టైల్స్, తలుపులు తొలగించాలి



**జలదంకి, నవంబర్28, ప్రభాతవార్తః** జలదంకి మండలం గట్టుపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మిచిన సచివాలయ భవనానికి నాసిరక టైల్స్, తలుపులు వేశారని వటిని వెంటనే తొలగించి డిజైన్‌లో కనపరచిన మెటీరియర్ వేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం జలదంకి సొసైటి డైరెక్టర్ గట్టుపల్లి వై.సి.పి నేత గొట్టిపాటి. వెంకటప్రసాద్ ఎం.పి.డి.ఒ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టర్ నాసిరకంగా చేస్తున్న విష యాన్ని గత ఎం.పి.డి.ఒ కు వివరించి వన్నవించామని అయితే క్రింది ఫ్లోర్‌కి అమర్చిన టైల్స్ తొలగించి మేలైనరకం అమర్చారని కాని పైఫ్లోర్‌లో మాత్రం యదావిదిగా వుంచారని పైగా ప్రధాన ద్వారం నాసిరక చెక్కలు అలాగేవున్నాయని వినతిపత్రంలో వివరించాడు. దీనిపై సంబందిత ఎ.ఇ దృష్టికి తీసుకుపోయామని తాము మార్చమని చెప్పినా కాంట్రాక్టర్ పెడచెవిన పెడుతున్నాడని ఎ.ఇ చేతులెత్తేశాడని తెలియజేశాడు. కావున విచారంచి తగుచర్యలు తీసుకోవాలని ఎం.పి.డి.ఒను కోరాడు.

## శబరి మలకి బయలు దేరిన అయ్యప్పస్వాములు



**కలిగిరి, నవంబర్28, ప్రభాతవార్త;** 41రోజు ధీక్షలు చేసిన అయ్యప్పస్వాములు సోమవారం శబరిమలకి బయు దేరారు. దీనితో కలిగిరి స్వాములతో నిండిపయింది. అయ్యప్పస్వాములు ప్రతిసంవత్సరం కలిగిరి నుండి అధిక సంఖ్యలో స్వాములు మాలలు వేస్తుంటారు. గతంలో కోవిడ్‌తో ఇబ్బందులు పడ్డ స్వాములు ఈసంవత్సరం అదేమీ లేకపోవడంతో ఈ సంవత్సరం అధిక సంఖ్యలో మాలలు వేసుకున్నారు. ఈ క్రమంలో స్వాములు సోమవారం స్వాములు శబరి మలకు బయలు దేరగా స్వాములను సాగనంపేందుకు బందువులు కుటుంబ సబ్యులు శివాలయానికి తరలివచ్చారు. ఈక్రమంలో కలిగిరి పండుగ వాతావరణం కనిపించింది.

## సచివాలయాలు తనిఖీ

**బిట్రగుంట, నవంబరు 28 ప్రభాతవార్త** మండలంలోని కోవూరుపల్లి, అల్లిమడుగు, ముంగమూరు గ్రామ సచివాలయాలను ఎంపిడివో ఆర్. గోవిందరావు సోమవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడంతో పాటు రికార్డులు పరిశీలించి వివిధ శాఖల కార్యదర్శులు విధి నిర్వహణలో వారి సామర్ధ్యాన్ని పరిశీలించారు. సిబ్బంది పనితీరును మెరుగుపర్చుకొని ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆయన ఆదేశించారు.

## అవెన్యూ ప్లాంటేషన్‌పై ప్రత్యేక దృష్టి



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** ఇటీవల కోవూరు మండలంలో జగనన్న పచ్చతోరణం పథకం కింద రోడ్డుకిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం జరిగిందని, అందులో చనిపోయిన మొక్కలను గుర్తించి తిరిగి మొక్కలు నాటేలా డ్వామా సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని డ్వామా ఏపీడీ మృదుల అన్నారు. కోవూరులోని డ్వామా కార్యాలయంలో సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నూతన పనులను పారదర్శకంగా ప్రతిపాదించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగనన్న కాలనీల్లో గృహాలు నిర్మిసున్న వారికి సంబంధించి 90రోజులు పనిదినాలను రికార్డులో నమోదు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో డ్వామా ఏపీవో సుబ్బారావు, ఉన్నారు.

## క్రీడా మైదానాలను ప్రైవేటీకరించడం మంచి పద్దతి కాదు



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** ప్రభుత్వం క్రీడా మైదానాలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం కోవూరులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద డీవైఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు సురేంద్ర మాట్లాడుతూ నెల్లూరులో ఉన్న ఏసీ సుబ్బారెడ్డి స్టేడియాన్ని ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వడం తాము పూర్తిగా వ్యతిరేకిస్తునా నమన్నారు. ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడి మరీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కన్ను క్రీడా మైదానాలపై పడిందన్నారు. వాటిని ప్రైవేటీకరణ చేస్తే పే అండ్ ప్లే విధానం తీసుకువస్తారని, దీని వలన క్రీడాకారులు, సీనియర్ సిటిజన్స్ అనేక ఇబ్బందులు పడతారన్నారు. తహసీల్దార్ ఎం. పద్మజకువినతిపత్రం అందజేశారు. డీవైఎఫ్‌ఐ నాయకులు రాము, సతీష్ ప్రసాద్, విజయ్, చాన్‌బాషా, శ్రీకాంత్, కరిముల్లా, బాషా, జిలానీ, తదితరులు ఉన్నారు.

## సదరం కింద 15 దరఖాస్తులు



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం సదరన్ కింద 15 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ కిషోర్ వచ్చిన కేసులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదరన్ కింద దరఖాస్తు చేసుకున్న వారు పరీక్షలకు వచ్చిన సమ యంలో వారి దగ్గర ఉన్న కేసులకు సంబంధించిన పాత రిపోర్టులు ఉంటే వాటిని తప్పక తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని వైసీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ అనగారిన వర్గాల వారిని అగ్రవర్ణం నుంచి కాపాడిన మహనీయుడు అయనే అన్నారు. భారతదేశంలో కుల నిర్మూలన కోసం 1847 లోనే తొలి దళిత పాఠశాలను ఆయన ప్రారంభించారన్నారు వివిధ సం ఘాల నేతలు ఎం. చిరంజీవి, కె. ప్రసాద్, రాజశేఖర్, అంజన్‌రావు, మునెయ్య, మస్తాన్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, అజిత్, తులసి, ఎంపీటీసీ సభ్యులు శ్రీహరి, వేణు, ఉపసర్పంచ్ మోషేలు ఉన్నారు.

## జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని టీడీపీ కార్యాలయంలో సోమవారం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనగారిన వర్గాల అభివృద్ధికి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త ఆయనే అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు రఘురామ్, పార్టీ నాయకులు ఎన్. వెంకట్, ఎస్ శ్రీనివాసులు, టి. వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాసులు, డి. ప్రసాద్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## చెయ్యి ఎత్తినా ఆగని ఉదయగిరి ఆర్టీసీ





**కలిగిరి, నవంబర్28, ప్రభాతవార్త;** చేయి ఎత్తినచోట ఆర్టీసీ బస్సులు ఆపబడును అని ప్రభుత్వం, ఆర్టీసీ సంస్త ప్రచారం చేస్తుంటాయి. ప్రయాణీకులే ఆర్టీసీకి నిధి. ఆర్టీసీ ప్రయాణం సుఖమయంఅంటూ ఆర్టీసీ ప్రచారం సాదిస్తుంది. కానీ అందుకు బిన్నంగా బస్సులో ప్యాసింజర్లు ఉన్నా లేకున్నా మనకేంటి సంభందం అంటూ కొందరు ఆర్టీసి సిబ్బంది వ్యవహరిస్తున్నారు. బస్టాండు సెంటరు ఉంటేతప్ప, బస్సులోనుండిదిగే వారు ఉంటే తప్ప బస్సులను ఆపడంలేదు ఉదయగిరి ఆర్టీసి సిబ్బంది. కొందరు బస్సులో ప్యాసింజర్లు లేకపోతే బస్టాండు సెంటర్లో ఆగి మరీ ప్యాసింజర్లను ఎక్కించుకుంటూ సంస్తకు ఉపయోగ పడుతుండగా మరికొందరుచేతిలో సెల్ మరోచేతిలో స్టీరింగు పట్టుకొని డ్రైవింగ్ చేస్తుంటారు. మరికొందరైతే డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రయాణీకులు చేయి ఎత్తినా ఆపకుండా పోతున్నారని ప్యాసింజర్లు ఆరోపిస్తున్నారు. సోమవారం ఉదయగిరి డిపోకు చెందిన బస్సు ఎక్కేందుకు ప్రయాణీకులు మార్గమద్యంలో బస్సు ఆపినా ఆపకుండా డ్రైవర్ వెళ్లారని దానితో ప్రమాదమని తెలిసినా ఆటో ప్రయాణాలే శరణ్యమైనట్లు ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. డిపోలో ఉండే అధికారులైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## అయ్యప్ప పూజలో ఎమ్మెల్యే మేకపాటి



**ఉదయగిరి నవంబర్ 28 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో అయ్యప్పస్వాములకు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి,ప్రచార కార్యదర్శి శాంతకుమారి అయ్యప్ప స్వా ములకు బిక్ష ఏర్పాటు చేశారు.ఈకార్య క్రమానికి ఉదయగిరి మండల నలుమూలల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు ప్రజలు హాజరైయ్యారు.అనంతరం భక్తి శ్రద్దలతో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశే కర్‌రెడ్డి,ప్రచార కార్యదర్శి శాంతకుమారి అయ్యప్ప పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు, తరలివచ్చారు.ఇటువంటి కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖ ర్‌రెడ్డికి,నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారికి అయ్యప్ప భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించండి



అనంతసాగరం,నవంబర్28ప్రభాతవార్త: మండలంలోని గ్రామాల్లోని సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్క రించాలని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రమణయ్య పేర్కొన్నారు. రేవూరులో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులను గుర్తించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని డిఎల్‌డిఓ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మధుసూధన్‌రావ్,డిప్యూటీ తహసిల్దార్ టి.ప్రదీప్, హౌసింగ్ ఎఇ ఉదయ్‌భాస్కర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సుద ర్శన్, ఎంఎఒ పి.శ్రీధర్‌రెడ్డి, రేవూరు సర్పంచ్ ఎ.బుజ్జమ్మ, ఉప సర్పంచ్ పి.నాగార్జునరెడ్డి, ఇస్కపల్లి వైసిపి నాయకులు పార్లపల్లి రవికుమార్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఇస్కపల్లి , రేవూరు వాలంటీర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుధ్యమెరుగుకు కృషిచేయండి



**వరికుంటపాడు,నవంబర్28,ప్రభాతవార్త:** శీతాకాలం సందర్భంగా గ్రామాలలో పారి శు ధ్యం పేరుకుపోయిందని డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలంటు ఆంధ్రప్రదేశ్ కంజ్యూమ ర్‌రైట్స్ ప్రొటక్షన్ ఫోరం ఆద్వర్యంలో సోమవారం ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా ఆసంస్త మండలాధ్యక్షుడు సి.హచ్ వెంకట మోహన్ ఉదయగిరి తాలూకా ప్రసిడెంట్ మేకపాటి. మాల్యాద్రి నాయుడు మాట్లాడుతు గ్రామాలలో డ్రైనేజి మూతలు లేకపోవడం కారణంగా దోమలు,ఈగల బెడద ఎక్కువగా వుందని దీనివలన డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు వృద్ధిచెందేందుకు అవకాశం వున్నందున చర్యలు చేపట్టాలన్నారు.అలాగే ప్లాస్టిక్ వినియోగం సైతం మండలంలో ఎక్కువగా వుందని వాటిని అరికట్టాలని వారు ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహేష్‌బాబు ప్రధానకార్యదర్శి వై.చన్నకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల పట్ల కూడా మక్కువ చూపాలి




**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి చదువుతో పాటు క్రీడల పట్ల కూడా మక్కువ చూపాలని ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ తెలిపారు. కోవూరు మండలం పాటూరు సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ వసతి గృహ విద్యార్థులతో వాలీబాల్ , క్రికెట్, క్యారమ్స్ ఆటలు ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా విద్యార్థులు మక్కువ చూపితే మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి సంక్షేమ వసతి గృహంలో తప్పనిసరిగా విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ చూపేలా సంబంధిత సంక్షేమాధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంక్షేమాధికారి నాగరాజు ఉన్నారు.

## జీపీడీపీ శిక్షణ కార్యక్రమం



**నెల్లూరు అర్బన్, నవంబరు 28, ప్రభాతవార్త:** గ్రామ స్వరాజ్ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు చేయబడిన స్థానిక ప్రభుత్వాలు మన గ్రామ పంచాయతీలు రాజ్యాంగంలోని 11వ షెడ్యూలులో చేర్చిన 29 అంశాలపై ప్రణాళికలు తయారు చేసి అందరికీ సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధి, సాధించవలసిన బాధ్యత గ్రామ పంచాయతీలపై ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు చూపుతో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయం వ్యవస్థ పంచాయతీరాజ్ సంస్థకి ఆదర్శప్రాయంగా ఉందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో సమ్మేళనం చేసి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనుసంధానంతో ఈ సంవత్సరం నాణ్యమైన జిపిడిపి తయారు చేసేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు అందించేందుకు మరియు ప్రణాళిక ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు గ్రామ వాలంటీరు వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుని రావడం ఎంతో గమనార్హం అన్నారు.

## పూలే దంపతులకు నివాళులు అర్పించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:** ప్రముఖ సంఘ సంస్కర్తలైన మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని పూలే దంపతుల విగ్రహాలకు నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశంలోని నిమ్న వర్గాల ప్రజలకుఅందరితో సమాన హక్కులు కల్పించేందుకు పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. మహిళల విద్య కోసం వారు అమలు చేసిన విధానాలతో సమాజంలో చైతన్యం పెరిగిందని వెల్లడించారు. ప్రతి ఏటా పూలే దంపతుల సంఘ సేవలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు.

## స్పందన ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాత వార్త:** ప్రజల నుంచి అందే స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమ వారం ఉదయం సంయుక్త కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో డిఆర్‌ఓసి వెంకట నారాయణమ్మ, నుడా విసి టి.బాపిరెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్ ఎం.వి.సు ధాకర్‌లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మా ట్లాడుతూ స్పందన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్రతి గురువారం జిల్లా కలెక్టర్‌లతో సమీక్షిస్తున్నారన్నారు. స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు నిర్ణీత గడవులో పరిష్కరించాలన్నారు. డిఆర్‌డీఏ డ్వామా, హౌసింగ్, మెప్మా, ఏపీఎంఐపీ పీడీలు సాంబ శివారెడ్డి, వెంకటరావు, నాగరాజు, రవీంద్ర, శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ డీఈవో సుబ్బారావు, మున్సిపల్ ఉప కమిషనర్ చెన్నుడు, డీపీవో ధనలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రంగవరప్రసాద్, డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ రవిబాబును సన్మానించిన జేసీ



**కోవూరు, నవంబరు 28 ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఫ్యామిటీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు ఇంటి వద్దే వైద్యం అందాలనే ఉద్దేశంతో దీనిని ప్రారంభించారు. జిల్లాలోనే కోవూరు మండలం ఇనమడుగు వైద్యాధికారులు డాక్టర్ రవిబాబు, డాక్టర్ ఇర్ఫాన్‌లు గ్రామాల్లో నడవలేకున్న, మంచానికే పరిమితమైన వారిని గుర్తించి వారి ఇంటి వద్దకే వెళ్లి తగిన వైద్య సేవలు అందజేయడమే కాకుండా అవసరమైన వారికి ఇంటి దగ్గరే చికిత్స కూడా అందించారు. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఇటువంటి ప్రతిభ ఉన్న వైద్యాధికారులను ఐదు మందిని అభినందించారు. నెల్లూరు జిల్లాలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్ రవిబాబును ఇటీవల కుటుంబ సంక్షేమ కమిషనర్ కూడా అభినందించారు. నెల్లూరు జిల్లాలో ఫ్యామిటీ డాక్టర్ కాన్సెప్ట్‌లో మంచి ప్రతిభ కనబరుస్తూ మొదటి స్థానంలో ఉన్న రవిబాబును సోమవారం జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య, పీపీసీ నోడల్ అధికారి డాక్టర్ దయాకర్ ఉన్నారు. తమ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవిబాబు జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా సత్కారం తీసుకోవడం పట్ల ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఫార్మాసిస్టులు, ఆశా కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

## వైసిపి పాలనలో పెరిగిన ధరలతో అల్లాడుతున్న పేద ప్రజలు



**పొదలకూరు నవంబర్ 28 ప్రభాతవార్త** రాష్ట్రంలో వైసిపి పాలన ప్రారంభం నుండి పెంచుకుంటు పోయిన ధరలతో పేద ప్రజల జీవితాలు బ్రతకలేక కొట్టుమిట్టాడుతున్నారని ఆయా కుటుంబాలు బ్రతుకు జీవుడా అంటుఅల్లాడుతున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వైసిపి పాలనపై ఘాటుగా విమ ర్శించారు. మండలంలోని తాటిపర్తి పంచాయితీ పరిధిలోని ఆనాటి కండ్రిక గ్రామంలో బాదుడే-బాదుడు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న సోమిరెడ్డి ఇంటింటికి తిరిగి వైసిపి పాలనలో పెరిగిన ధరలను వివరిస్తు కరపత్రాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైసిపి పాలనలో ఏ వర్గం వారు భాగుపడుంది లేదని కష్టాలతో సతమతమౌతున్నారని విమర్శించారు.రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఎన్నో అవస్థలు ఎదుర్కుంటున్నారని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ళుగా ఎవ్వరు పట్టించుకోని సమస్యలకు తాను శాశ్వత పరిష్కారం చూపారని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణిగోవర్దన్‌రెడ్డి చెయ్యలేని సమస్యలు ఎన్నిటికో తాను పరిష్కారం చేసినట్లు ఆయన తెలిపారు.కాకాణి ఆయన తండ్రి చెయ్యలేని దక్షణకాలువ,కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్,పెద్ద ఆసుపత్రి, మినరల్‌వాటర్ ప్లాంట్,తాను ఆనాడు గెలవకపోయినా కోట్ల రూపాయాలతో అభివృద్ధి చేసిన పనులను గుర్తు చేశారు.ఓడిన గెలిచినా తాము జనం కోసం పోరాడతామని అన్నారు. ఈకార్యక్రమంలో పొదలకూరు టిడిపి మండలాద్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు,తాటిపర్తి టిడిపి నాయకులు బాలిరెడ్డి హనుమారెడ్డి,బుజ్జం సుబ్బరామిరెడ్డి,కశిరెడ్డి సుబ్బారెడ్డి,పల్లారపు వేణు, కృష్ణా,చేవూరు వెంకటరమణయ్య,విజ య్,శ్రీని వాసులు,కండే మస్తానయ్య, టిడిపి కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ టోర్నమెంట్ బహుమతి ప్రదానం చేసిన డిఎస్పీ వీరాంజనేయరెడ్డి




**మనుబోలు, నవంబరు 28 ప్రభా తవార్త** పోలీసులకు మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యం అవసరమని నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరాంజనేయరెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో షటిల్ టోర్నమెంట్ విజేతలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎస్పీ వీరాంజనేయరెడ్డి బహుమతులు అందజేశారు.ఈ సందర్భం గా జరిగిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ పోలీసులకు ఆటలు కూడా ముఖ్యమని వృత్తిలో అంకితభావంతో పని చేయాలన్నారు. నేరాల పట్ల పోలీసులు అప్రమత్తంగా వుండాలని చెప్పారు. సైబర్ నేరాలు పెరిగాయని వా టిని అరికట్టడంలో పోలీసులు చురుగ్గా వుండాలన్నారు. పోలీసుల ఉద్యోగం క్రమశిక్షణతో కూడుకున్నదని ఫ్రెండ్లీ పోలీస్ అలవర్చు కోవాలన్నారు. ఈ సమావేశంలో సిఐ సంగమేశ్వరరావు, మనుబోలు ఎస్ఐ ముత్యాలరావు, పొదలకూరు ఎస్ఐ ఎస్.కె.కరీముల్లాలు మాట్లాడారు. విన్నర్స్ ముత్యాలరావు టీమ్, రన్నర్స్ గోపి, మాధవ్‌లకు డిఎస్పీ వీరాంజనేయరెడ్డి షీల్డ్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ప్రసాద్, హెడ్‌కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, రాజగోపాల్‌రెడ్డి, నారయ్య, రైటర్ శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ భాధితులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలి



**నెల్లూరు,నవంబరు28 ప్రభాతవార్త-విద్య** అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట అగ్రిగోల్డ్ బాధితులు చేపట్టిన 30గంటల దరా మ్రగహనిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన ఆపార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబులతో కలిపి సందర్శించి వారి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు అగ్రిగోల్డ్ బాధితులకు తమ మద్దతు, సహకారం ఉంటుందన్నారు. ఈ అగ్రిగోల్డ్ వలన దేశ వ్యాప్తంగా 32లక్షలమంది మోసపోవటం జరిగిందన్నారు. ఎంతో మంది అప్పుల భాదలు తాళ్లలేక ఆత్మార్పణ చేసుకున్నారన్నారు. మరెంతో మంది ఇళ్లు కట్టుకోడానికి,పిల్లల పెళ్లిల్లు చేసుకోడానికి, భవిష్యత్ అవసరాల కోసం దాచిన నగదును ఈ అగ్రిగోల్డ్ లో పెట్టి రోడ్ల పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే కేవలం ఆరు నెలల్లో బాధితుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి విచ్చ మూడేళ్ల గుడుస్తున్నా ఇంత వరకు వారిని పట్టించుకోలేదన్నారు. 6వేలకోట్ల పెట్టుబడులు పెట్టి నష్టపోయిన బాధితులకు వైకాపా ప్రభుత్వం కేవ లం 667కోట్లు మాత్రమే పంపి చేతులు దులుపుకుందన్నారు. ఇంకా లక్షాలాది మంది బాధితుకలు సహాయం అందాల్సి ఉందన్నారు.జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మాట్లాడుతు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాదితుల పక్షాన జ నసేన ఉంటుందని, బాధితులకు న్యాయం జరగని పక్షంలో బాధితులతో కలిసి తాము ఆందోళణ చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.కృష్ణారెడ్డి, షేక్.ఆలియా, హరిరెడ్డి, అకి 2శెట్టి శ్రీధ ర్, జీవన్, రమేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేకు జనసేన ఘననివాళి



**నెల్లూరు,నవంబరు28 ప్రభాతవార్త-విద్య** మహాత్యజ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు సమాజంలో అసమానత్వాన్ని రూపుమాపేందుకు, అక్షరాస్యతను పెంచేందుకు పూలే దంపతులు చేసినకృషి భావి తరాలకు స్ఫూర్తిదాయ కమన్నారు. చదువుతోనే సమానత్వం సాధ్యమని తెలిపిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదిరించి వారికి న్యాయం జరిగేలా చేసిన ఘనత పూలేకే దక్కుతుందన్నారు. యువత వారి ఆశయస్థానకోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలు రాష్ట్రాభివృద్ధికి ఎంతో కీలకమని, నాటి మహనీయుల మార్గంలో పయనిస్తూ ప్రజా సేవకోసం అంకితమైన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. వైకాపా అఘాయిత్యాలు రోజురోజుకూ పెరిగిపోతున్న తరు ణంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపేందుకు సరైన నాయకత్వం కావాలని తమ అదినేతతోనే ఇది సాధ్యమౌతుందన్నారు. అనంతరం పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు కృష్ణారెడ్డి, ఆలియా, హరిరెడ్డి, శ్రీధర్, జీవన్, రమేష్, మంజు,వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోఢీ చిన్నారి మృతి



**కొండాపురం,నవంబర్28,ప్రభాతవార్త:** కొండాపురం మండలం సాయిపేట ఎస్.టి కాలనీలో ఆటోఢీకొని రెండేళ్ళ చిన్నారి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్తానికుల కథనం మేరకు వివరాలి లా వున్నాయి.కావలినుండి కూల్‌డ్రింక్స్‌లో టుతో ఓఆటో తరచూ వస్తూవుంటుంది. ఆదే క్రమంలో సోమవారంకూల్‌డ్రింక్ లోడుతో సాయిపేటకు వచ్చి కొన్నిషాపులకు కూల్‌డ్రింక్ దించి తిరిగిపోయే క్రమంలో ప్రమాదవశాత్తు ఆటో కిందపడి రెండు సవవత్సరాల చిన్నారి మృతి చెందింది ఈసమాచారం తెలుసు కున్న కొండాపురం ఎస్.ఐ ఎస్.కె ఖాజావలి తన సిబ్బందితో హుటాహుటీన సంఘటనా స్తలానికి చేరుకొని ఎలా జరిగిందని విచా రించు కొని కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపాడు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట,బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031